వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 119 సోమవారం | 06 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

# గాడిదతో వచ్చి నామినేషన్



## నిరుద్యోగి వినూత్న నిరసన

కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఓ నిరుద్యోగి వినూత్న రీతిలో నామినేషన్ వేసి తన నిరసనను వ్యక్తం చేశారు. బీర్కూర్ మండలానికి చెందిన భాస్కర్ కొంత కాలంగా ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చినా పోటీ పరీక్షలు నిర్వహించకపోడంతోపాటు ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడంతో విసిగిపోయిన అతను సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు తనతో పాటు ఓ గాడిదను వెంట తీసుకొని రిటర్నింగ్ కార్యాలయానికి వచ్చారు. దీంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు.- **వరంగల్ వాయిస్, కామారెడ్డి**




2లో

## 'ఎర్రబెల్లి' నామినేషన్ దాఖలు



8లో..

## నిరుద్యోగుల ఉసురు పోసుకుంటన్న ప్రభుత్వం

**బీజేపీ హనుమకొండ అభ్యర్థి రావు పద్మ**



## కేసీఆర్ టూర్ షెడ్యూల్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 13న సీఎం కేసిఆర్ నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. అదే విధంగా ఈనెల 14న పాలకుర్తి, 17 న పరకాల, 18న చేర్యాల, 20న స్టేషన్ ఘనపూర్, 28న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు బీఆర్ ఎస్ ప్రతినిధులు ప్రకటించారు. - **వరంగల్ వాయిస్, వరంగల్**

## దొరలు కాదు.. ప్రజలే గెలవాలి

**సామాజిక న్యాయమే ధ్యేయం**

**కుటుంబ పాలనను పాతరేయాలి**

**కమలంతోనే అభివృద్ధి సాధ్యం**

**బీజేపీ అభ్యర్థి**
**డాక్టర్ కాళీ ప్రసాదరావు**



7లో

# బోర్ నీళ్లకు పన్ను!





**తెరపైకి సరికొత్త సర్క్యులర్**

**విడుదల చేసిన తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖ**

**10 రోజుల్లో క్రమబద్ధీకరించుకోవాలి**

**లేకుంటే జరిమానా తప్పదు**

వివరాలు 2లో..



GOVERNMENT OF TELANGANA
GROUND WATER DEPARTMENT

From:
Sri M. Srinivasa Rao, M.Sc. (Tech),
District Ground Water Officer,
Ground Water Department,
HANUMAKONDA.
Mail Id. ddwarangalurban@gmail.com
Cell No. 9154118703.

To
M/s. Life line hospital
Ramnagar,
Hanumakonda.

Date - 06/11/2023

Letter No. 206/T/TSGWER-23/2023

Respected Sir/Madam,

Sub: - Ground Water Department - Hanumakonda District – Telangana State Ground Water Extraction Rules, 2023, to regulate and control ground water extraction in the State - Obtain NOC for Ground Water Extraction Users - Regarding.

Ref: - 1. G.O. Ms.No.15, Dt: 27.05.2023, Irrigation & CAD (WRG-GRC) Department, Govt. of Telangana.
2. Memo No.3375/GWD/HG I/TSGWER-23/2023, dated: 13.06.2023 of the Director Groundwater Department, Hyderabad.
3. Note file No. 206/T/TSGWER-23/2023, Dt:14.08.2023 approved by the District Collector, Hanumakonda.

-oo0oo-

Kind attention is invited to the subject and reference cited, it is to inform that vide 1st reference cited the G.O. Ms.No.15 has been issued by the Govt of Telangana for Telangana State Ground Water Extraction Rules, 2023, to regulate and control ground water extraction in the State, in tune with Guidelines of the Central Ground Water Authority.

In this connection, it is mandatory to obtain NOC from the undersigned authority, pay ground water abstraction charges as applicable and adopt latest water efficient technologies so as to reduce dependence on ground water resources.

In view of the above, the Director, Groundwater Department, Hyderabad, has instructed this office to sensitize on monitoring and issue notice to the ground water extraction users i.e. Commercial /Industries/packaged drinking water/ Bulk water Supply units in view of the adopting Telangana State Ground Water Extraction Rules, 2023.

Accordingly, officers of this department will inspect the firm premises for gathering certain basic information and Ground Water NOC/Permission under TS-iPASS/ Single window/ Concerned Authority. If there is no proper NOC/Permission from this department, the management is requested to regularize the existing Dug wells/Bore wells within 10 working days. If not, the penalty will be leiaed as per the G.O. Ms.No.15.

Yours faithfully,

District Ground Water Officer
Gwd, Hanumakonda.

ఇంత కాలం ఇంటి పన్ను కట్టాం.. తాగు నీటి పన్ను కట్టాం..కొత్తగా చెత్త పన్ను కూడా కడుతున్నాం.. ఇకపై బోరు నీటికి కూడా పన్ను కట్టాల్సిందే. ప్రకృతి సంపదైన భూగర్భ జలాలను గతంలో మాదిరిగా ఇబ్బడి ముబ్బడిగా వినియోగించుకుంటామంటే ఇకపై చెల్లదు. నువ్వు వినియోగించుకున్న దానికి లెక్కలు కట్టి పన్ను వసూలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఈ మేరకు తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖ సరికొత్త సర్క్యులర్ ను తెరమీదికి తీసుకొచ్చింది. పరిశ్రమలు, వాటర్ ప్లాంట్లు, వాణిజ్య సంస్థలతోపాటు పెద్ద మొత్తంలో భూగర్భ జలాలను వినియోగించుకునే వారు పది రోజుల్లో తమ బోర్లను క్రమబద్ధీకరించుకోవాలంటూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. లేకుంటే జరిమానా తప్పదంటూ హెచ్చరించారు. అయితే అపార్ట్ మెంట్లకు వర్తించేలా రూపొందించిన ఈ సర్క్యూలర్ త్వరలోనే గృహ వినియోగదారులకు కూడా వర్తింపజేస్తారన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

# బోర్ నీళ్లకు పన్ను!

**తెరపైకి సరికొత్త సర్క్యులర్**

**విడుదల చేసిన తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖ**

**10 రోజుల్లో క్రమబద్ధీకరించుకోవాలి**

**లేకుంటే జరిమానా తప్పదు**



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ఇంతకాలం ఇంటి పన్ను, తాగు నీటి పన్ను, చెత్త పన్ను మాత్రమే చెల్లించిన ప్రజలపై తెలంగాణ ప్రభుత్వం కొత్తగా బోర్ నీటి పన్ను విధించేందుకు సిద్ధపడుతోంది. భూగర్భ నీటి రక్షణ పేరుతో భారీగా అదాయం పొందేలా ప్రణాళిక రచించింది. బోరు బావుల ద్వారా నీటిని తోడటంపై కఠిన ఆంక్షలు విధించింది. బోరు బావులకు డిజిటల్ వాటర్ ఫ్లో మీటర్లు అమర్చి నిర్దేశిత పరిమితికి మించి నీటిని తోడితే ప్రాంతాన్నిబట్టి అదనంగా తోడే ప్రతి లీటర్ నీటిపై పన్ను విధించేందుకు తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖ సమాయత్తమైంది. ఇప్పటికే నల్లాల ద్వారా సరఫరా చేస్తున్న నీటికి మీటర్లకు బిగించి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఇకపై ప్రజలు సొంత డబ్బులు పెట్టి వేయించుకున్న బోరు నీటి వినియోగంపై కూడా ఆంక్షలు పెట్టారు. అయితే భూగర్భ



జలాల రక్షణ కోసం పన్ను విధింపా లేక ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రభుత్వం కొత్త ఎత్తుగడా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఖర్చులు పెరిగి మద్యతరగతి కుటుంబాలు సతమతమవుతుంటే మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా బోర్ వాటర్ పై పన్ను విధించడం ప్రజలపై పెను భారం కానుందని సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజల అవసరాలు తీర్చేది భూగర్భ జలాలే..

పరిశ్రమలు, ఇండ్లు, అపార్ట్‌మెంట్ల వారి నీటి అవసరాలు తీర్చేది భూగర్భ జలాలే. నీరు సమృద్ధిగా లేని ప్రాంతాల్లో జనావాసాలు కూడా తక్కువగానే ఉంటాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో అవసరానికి మించి భూగర్భజలాలు తోడేస్తుండటంతో నీటిమట్టం పడిపోతోంది. దీనిని ఆసరాగా చేసుకొని తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖ భారీ ప్రణాళిక రచించింది. నీటి తోడకంపై ఆంక్షల పేరుతో భారీ ఆదాయం సమకూర్చుకోవడంపై దృష్టి సారించింది. నీటి వినియోగాన్ని బట్టి ముక్కు పిండి పన్నులు వసూలు చేసేందుకు సిద్ధపడుతోంది. ఈ మేరకు జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్, హనుమకొండ పేరుతో నగరంలోని పలువురికి నోటీసులు జారీ చేశారు.

### 10 రోజుల్లో క్రమబద్ధీకరించుకోవాలి..

వాణిజ్య సంస్థలతోపాటు పరిశ్రమలు, వాటర్ ప్లాంట్లు, పెద్ద మొత్తంలో నీటిని వినియోగించుకునే వారు పది రోజుల్లో తమ బోర్లను క్రమబద్ధీకరించుకోవాలంటూ నోటీసులు జారీ చేశారు. భూగర్భ జలవనరుల శాఖ నుంచి ఎన్ ఓసీ పొందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస రావు పేరుతో వినియోగదారులకు నోటీసులకు అందాయి. టీఎస్ ఐ పాస్ ద్వారా దరఖాస్తు చేసుకొని తప్పని సరిగా అనుమతులు పొందాలంటూ హెచ్చరించారు. లేకుంటే జీవో నెంబర్ 15 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామంటున్నారు. అయితే పెద్ద మొత్తంలో నీటిని వినియోగించుకునే అపార్ట్‌మెంట్లు, హౌజింగ్ సొసైటీలను కూడా పన్ను పరిధిలోకి తీసుకురావడంతో సాధారణ జనం బెంబేలెత్తుతున్నారు. త్వరలోనే సాధారణ జనంపై కూడా బోరు నీటి వినియోగం పన్ను పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## 'ఎర్రబెల్లి' నామినేషన్ దాఖలు

**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తిలోని తహశీల్దార్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ పత్రాన్ని ఆయన సమర్పించారు. అంతకుముందు పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన.. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యర్తలు, అభిమానులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. 1994లో తొలిసారి వర్ధన్నపేట నుంచి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టిన దయాకర్ రావు వరుస విజయాలతో రికార్డు సృష్టించారు. 1999, 2004లో కూడా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంగా మారింది. అప్పటివరకు ఉన్న చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తిగా అవతరించింది. 2009 సాధారణ ఎన్నికల్లో దయాకర్ రావు పాలకుర్తి నుంచి పోటీ చేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014, 2018లో కూడా పాలకుర్తి నుంచి విజయం సాధించారు.

## నిరుద్యోగులను నిండా ముంచుతున్న ప్రభుత్వం

**అప్లికేషన్ల ద్వారా రూ.222కోట్ల ఆదాయం**

**డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అధికార బీఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యగులను నిండా ముంచుతోందని ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల ఆరోపించారు. సోమవారం వరంగల్ వెస్ట్ నియోజకవర్గం అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ఆఫీస్ లో ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1,2,3,4తోపాటు పోలీస్, డీఎస్సీ, గురుకులం, ఇతర ఉద్యోగాలకు సుమారు ఐదు లక్షలకు పైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. వీరు చేసుకున్న దరఖాస్తుల ద్వారానే ప్రభుత్వానికి రూ.222కోట్ల ఆదాయం లభించిందని ఆరోపించారు. అసలే ఉద్యోగం లేక ఆగమాగమవుతున్న నిరుద్యోగులనుంచి ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించడం కేసీఆర్ కే చెల్లిందన్నారు. ఇవే కాకుండా ఉద్యోగాలకోసం ఎంతో మంది హాస్టల్ ఫీజు, బస్సు చార్జీలు, ఇతర అవసరాలు తీర్చుకోలేక సతమతమవుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా మేల్కొని మీ పిల్లల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని డాక్టర్ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## మోడీ సభను జయప్రదం చేద్దాం

**బీజేపీ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రేపు హైదరాబాద్ లోని ఎల్.బి.స్టేడియంలో నిర్వహించనున్న బీసీ ఆత్మగౌరవ సభకు వరంగల్ ప్రజలు ప్రభంజనంలా తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఓ సిటీలోని ప్రదీప్ రావు స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ సభలో బీజేపీ బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం గతంలోనె బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బీసీల న్యాయమైన కోరికలు, హక్కులు, బాధ్యతలు, బీసీల సాధికారతపై సమగ్రమైన చర్చల తరువాత డిక్లరేషన్ పై బహిరంగ సభలో మాట్లాడనున్నారన్నారు. ఈ మేరకు బీసీ కుల సంఘాల నాయకులు అశేషంగా తరలి వచ్చి మోడీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా బీసీ మోర్చ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓబీసి మోర్చ అధ్యక్షులు కందిమళ్ల మహేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, గంట రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, కార్యదర్శి గడల కుమార్ యాదవ్, కోమాకుల నాగరాజు, కోట సతీష్, మడిపెల్లి నాగరాజు, మెంతుల యాదగిరి, ఆకుతోట రాజు, వంగ సంపత్, కట్టర్ సతీష్, బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లోని నవచేతన (విశాలాంధ్ర) బుక్ హౌస్ లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను సోమవారం సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందించి మనిషి జీవితాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాయన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని నిరంతరం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. పిల్లలకు, పెద్దలకు, అన్ని వర్గాల వారికి అవసరమైన పుస్తకాలను నవచేతన పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. ఈ పుస్తక ప్రదర్శనను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవచేతన విజ్ఞాన సమితి సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందని, అన్ని రకాల పుస్తకాలపై 10 నుంచి 30 శాతం వరకు ప్రత్యేక తగ్గింపును అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్.శ్రీధర్, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రచయితలు, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.శంకర్ నారాయణ, గడ్డం కేశవమూర్తి, ఎ.తిరుపతి రెడ్డి, మురళి, న్యాయవాది బండి మొగిలి, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, పాత్రికేయులు అంతడుపుల శ్రీనివాస్, సంపతి ప్రభాకర్, ఎండి. ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, బీమప్ప, బుక్ హౌస్ సిబ్బంది రమేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ధనశ్రీ కూచిపూడి నాట్య ప్రదర్శన



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** వెన్నెల రాధా మాధవ కల్చర్ అసోసియేషన్ గుంటూరు వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో మయూరి నాట్య కళాక్షేత్రం గురువు కుందే అరుణ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు ధనశ్రీ కూచిపూడి నాట్య ప్రదర్శన పలువురిని అలరించింది. వివరాల్లోకి వెళ్లితే ఇటీవల రాష్ట్రస్థాయిలో రవీంద్ర భారతిలో త్యాగరాయ గాన సభలో నటరాజ నీరాజనంలో కూచిపూడిలో తన ప్రతిభతో పలువురిని ఆకట్టుకుంది. ధనశ్రీ కూచిపూడి భరతనాట్యాలలో తన నృత్య కౌశల్యాన్ని ప్రదర్శిస్తూ ముల్కనూర్ కీర్తిని నలుదిశలా చాటుతూ చిన్నారులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ముల్కనూర్ కు చెందిన రామరపు రాజు-సంధ్యారాణిల కూతురు ధనశ్రీ ఎన్నో అవార్డులను ప్రశంస పురస్కారాలు అందుకుంటుంది. మయూరి నాట్య కళాక్షేత్రం కుందే అరుణ రాజ్ కుమార్ గురువు వద్ద శిక్షణ తీసుకుంటుంది. ప్రతిరోజు నృత్య ప్రత్యేక సాధన చేస్తూ నాట్య రంగంలో తనకున్న ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటుందని, అద్భుత ప్రతిభను పలువురు కొనియాడారు.

## బీఆర్ఎస్‌లో భారీగా మైనార్టీల చేరిక



**వరంగల్ వాయిస్, కాటారం :** భారత రాష్ట్ర సమితి పార్టీలో భారీగా మైనార్టీలు చేరారు. సోమవారం రాజగృహలో మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్ ఆధ్వర్యంలో కాటారం మండలానికి చెందిన మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మహమ్మద్ జమీర్ ఖాన్, మహమ్మద్ ముబీన్ బేగ్, మహమ్మద్ సమీర్ షేక్ తాజుద్దీన్, షేక్ తౌశిఫ్, మహమ్మద్ సుల్తాన్, మహమ్మద్ అక్మల్, మహమ్మద్ అస్లాం సద్దాం, చోటే మహబూబ్, చాంద్ పాషాబీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుపునకు కృషిచేస్తామని ఆపార్టీలో చేరిన మైనార్టీలు వెల్లడించారు.

## బీసీలపై బీఆర్ఎస్ తన వైఖరి స్పష్టం చేయాలి



**వరంగల్ వాయిస్, సుబేదారి :** బీసీల అభివృద్ధి సంక్షేమం పట్ల బీఆర్ఎస్ తన వైఖరి స్పష్టం చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. సోమవారం సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీల పట్ల బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ వైఖరి స్పష్టం చేయబోతున్న తరుణంలో బీఆర్ఎస్ కూడా బీసీల పట్ల తమ వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 10సంవత్సరాల పాలనా కాలంలో బడ్జెట్ లో బీసీలకు కేవలం మూడు శాతం కంటే తక్కువ నిధులు కేటాయించడమే కాకుండా కార్పొరేషన్ లకు నిధులు కూడా తగ్గించారన్నారు. బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పై ఆంక్షలు పెట్టి పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా అన్యాయం చేశారని అభిప్రాయపడ్డారు. పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచే హామీ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసనసభ ఎన్నికలలో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీ కేవలం 22మంది బీసీలకు మాత్రమే అవకాశం కల్పించి అన్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రమేష్, నరేందర్ చారి పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

### జేఏసీ చైర్మన్ కోదండరాం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కొట్టుకుపోతుందో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అలాగే కొట్టుకపోతుందని జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరాం మాట్లాడారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్లు ఇరిగేషన్ పై ఖర్చుపెట్టిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాదని, కాంట్రాక్టర్ల ప్రాజెక్టని, కాంట్రాక్టర్ల జేబులు నింపే ప్రాజెక్ట్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 25వేల కోట్లు గల్లంతయ్యాయని, మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనికిరాకుండా పోయాయన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టినప్పుడు గ్రామస్తుల దగ్గర తక్కువ డబ్బులకే భూములు గుంజుకున్నారని, వారికి న్యాయం జరగకుండానే రాత్రిపూట కొట్టి బుల్డోజర్లతో కూల్చి గ్రామాన్ని ఖాళీ చేయించారన్నారు. అయినా ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ మళ్లీ గెలిస్తే చిప్ప చేతికి వస్తుందన్నారు. తెలంగాణను సరి చేసుకోవలసిన అవసరం ఏర్పడిందని, కాబట్టి ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. ప్రజాస్వామిక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడాలని కాంగ్రెస్ కు జేఏసీ పక్షాన కొన్ని డిమాండ్లతో సంపూర్ణ మద్దతు తెలిపామన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయడానికి అందరం పూనుకుందామని, గెలవలసింది నువ్వు నేను కాదని గెలవలసింది తెలంగాణ ప్రజలన్నారు. హుస్నాబాద్ నుంచి ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

## బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు

### ఎమ్మెల్యే అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రధాన కార్యదర్శి బొక్క కుమార్ సోమవారం హనుమకొండలోని ఆరూరి రమేష్ నివాసంలో తన అనుచరులతో కలిసి 100మందికి పైగా వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ కేసీఆర్ 2023 మానిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన వారిని పార్టీ కాపాడుకుంటుదని, వారికి సముచిత స్థానం ఇస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో జిల్లా మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొక్క మార్థమ్మ, మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేకల రమేష్, సోనియా, శ్రీధర్ గౌడ్, బొడ ఐలయ్య, జన్ను సురేందర్, ప్రేమ కుమార్, మొగిలి,రవీందర్, ప్రభాకర్, సుమన్, అనిల్, రవి, చక్రి, జ్యోతి, మాధవి, అలేఖ్య, ఇసాక్, భాగ్య, ఇందిరా, రమ, మల్లికాంబ, ప్రేమలత, స్వప్న, రంజిత్, నవీన్, సుమలత వీరితో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాపిషెట్టి శ్రీధర్, ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్, సీనియర్ నాయకులు రవీందర్, సతీష్, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో భారీగా చేరిన యువకులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని చౌళ్ళపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, మోరి రాజేశ్వరరావు యాదవ్, మామిడాల శ్యామ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, యాద కుమారస్వామి ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన యువ నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ప్రధాని నరేంద్రమోడీ పాలన, సంక్షేమ పథకాలకు, తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని బీజేపీ ప్రకటించినందుకు మద్దతు ఇవ్వాలని బీసీ బిడ్డ డా.పగడాల కాళీ ప్రసాద్ నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీలోకి చేరగా వారికి కాళీ ప్రసాద్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, బీసీ బిడ్డను గెలిపించుకుంటామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. నడికూడ మండలం కాంగ్రెస్ లో చేరికల పరంపర కొనసాగుతుంది. ఈ మేరకు నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నల్ల సుభాష్ రెడ్డి, ఉద్యమకారులు నల్ల శ్రీనివాస్ రెడ్డి, నల్ల కిరణ్ రెడ్డి, నల్ల ఇంద్రసేన రెడ్డి, నల్ల పద్మాకర్ రెడ్డి, గంగిడి అశోక్ రెడ్డి, భోజ మహేందర్ రెడ్డి, ఎలుక మల్లారెడ్డి, పాలకుర్తి సురేష్, మటూరి సతీష్, రాయపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మాదారం సొసైటీ వైస్ చైర్మన్ చెనుమల్ల సురేందర్ రెడ్డి, డెంగు రాజు, దొంగల వినయ్ చేరగా పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు బళ్ళు రమేష్, మండల నాయకులు బచ్చుటి మోహన్ రావు, నల్ల రఘుపతిరెడ్డి, నల్ల బుచ్చి రెడ్డి, పర్ణం మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు డేంగు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# దత్త క్షేత్రంలో మహాలక్ష్మి యాగం

**సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతాలు**

**దీపావళి రోజు నాణెములతో అమ్మవారికి అర్చన**

**శ్రీ దత్త విజయానంద తీర్ధ స్వామీజీ రాక**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దీపావళి పర్వదినం సందర్భంగా నగరానికి అవధూత దత్త పీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్ధ స్వామి వస్తున్నారని, ఆశ్రమం నందు విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు దత్త క్షేత్రం ట్రస్ట్ చైర్మన్ వైవీ వామన్ రావు తెలిపారు. సోమవారం దత్త క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వామీజీ వరంగల్ ప్రోగ్రామ్స్ కు సంబంధించిన వివరాల కరపత్రాలను ట్రస్ట్ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు మాట్లాడుతూ ఈ నెల 10న శ్రీ స్వామీజీ ఆశ్రమానికి చేరుకుంటారని శనివారం సాయంత్రం స్వాగత సభ, ఆదివారం ఉదయం వేద మంత్రాలతో శ్రీ సూక్త లక్ష్మి యాగం, అనంతరం ఉదయం 10గంటలకు వెయ్యి మంది భక్తులచే సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతాలు, శ్రీ స్వామీజీ వారి సమక్షంలో జరుగుతాయని, సాయంత్రం దివ్యనామ సంకీర్తన భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆదివారం దీపావళి పర్వదినం సందర్భంగా ఉదయం 10గంటలకు శ్రీ సూక్త యాగం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఆశ్రమంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో శ్రీ స్వామీజీ వారిచే అమ్మ వారికి శ్రీ చక్రంనకు స్వామీజీతో కొత్త నాణేములతో అర్చన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు స్వయంగా అర్చన చేసిన నాణేములను భక్తులకు స్వామీజీ ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని, భారీ సంఖ్యలో భక్తులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు, డాక్టర్ కంటేంలక్ష్మి నారాయణ, ప్రొఫెసర్ శివ రామ కృష్ణప్రసాద్, వద్దిరాజు శర్వాణి, చకిలం ఏకాంబరం, దత్త ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్,అర్చకులు రాపాక గోపికృష్ణ శర్మ, వడిచర్ల శ్రీనివాస్, వెల్ది రవీందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ వరంగల్ మహానగర్ కార్యదర్శిగా ఆరెపల్లి సుజిత్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన నగర అభ్యాస వర్గాలో వరంగల్ విభాగ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్ పాల్గొని ఏబీవీపీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహానగర్ కార్యదర్శిగా ఆరెపల్లి సుజిత్ ఎన్నుకయ్యారు. అనంతరం సుజిత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మహా నగర్ కార్యదర్శులను నియమించిన విద్యార్థి పరిషత్ పెద్దలకు, అదే విధంగా కార్యకర్తలకు హనుమకొండ జిల్లా కన్వీనర్ అయితే నిఖిల్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### బీజేపీ జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్



**వరంగల్ వాయిస్, రేగొండ :** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని బీజేపీ జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్ అన్నారు. సోమవారం తిరుమలగిరి గ్రామంలో, రేగొండ మండల బీజేవైఎం అధ్యక్షుడు దయ్యాల కిరణ్, ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్ పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణలో తప్పనిసరిగా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం చేయడమే ఎజెండాగా బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈసారి భూపాలపల్లి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు దేశ్మీ సాంబయ్య, గంట కిషోర్, శక్తి కేంద్ర ఇంచార్జ్ దేశ్మీ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు పొలబోయిన విజేందర్, దేశ్మి రవీందర్, ఊకంటి తిరుపతిరెడ్డి, గడ్డం రమేష్, లాంసాని సంపత్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కొండేటి శ్రీధర్ కూతురు శిరీష ప్రచారం



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ ను గెలిపించాలని అభ్యర్థిస్తూ కడారి గూడెం గ్రామం బూత్ నెంబర్ 224లో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్ కూతురు కొండేటి శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని ఓటర్లను కమలం గుర్తుకు ఓటు స్థానికుడు, వర్ధన్నపేట ముద్దుబిడ్డ, మృదు స్వభావి, అందరి కష్టాలను తీర్చే మనిషి శ్రీధర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు గార్లపాటి మంజులా రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు జడ సతీష్, జిల్లా నాయకుడు కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పింగిలి రాజేందర్రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షుడు చెంగల సురేష్, బూత్ అధ్యక్షులు బండారి ప్రశాంత్, చిర్రాకేష్ గౌడ్, మండల కార్యవర్గ సభ్యులు రాజేందర్రెడ్డి, ఇటికాల ప్రశాంత్, గజ్జల దేవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పరంపర



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండలం కొగిల్వాయి, ఊరుగొండ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి దామెర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి రాగా వారికి పరకాల ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారంటీలను వెంటనే అమలు చేస్తుందన్నారు. అలాగే గతంలో నర్సంపేటలో అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపించిన విధంగా పరకాల నియోజకవర్గం కూడా అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో చెయ్యి గుర్తుకు ఓటేసి పరకాల నియోజకవర్గంలో, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఇతరులకు ప్రాణదానం చేయవచ్చని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదానందం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ జన్ను స్వామి తన 54వ జన్మదినాన్ని పురస్కరించుకుని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఆదివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వేముల నాగరాజు, బొల్లారపు సదానందం మాట్లాడుతూ 39సంవత్సరాలుగా జన్మదినం రోజు జన్ను స్వామి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధిలోకి వచ్చినప్పటికీ కృత్రిమంగా రక్తాన్ని తయారు చేయలేమన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. స్వచ్ఛంద రక్తదానం కోసం యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రటరీ డాక్టర్ పొడిచెట్టి విష్ణు వర్ధన్, డాక్టర్ బరుపాటి గోపి, జేసీ కొర్నెల్, జన్ను శ్యామ్ కుమార్, వంశీ, నాగరాజు, మహ్మద్ అమీర్, జన్ను కపిల్ దేశాయ్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలంకొత్తగూడెం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి, చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. గ్రామానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. కారు గుర్తుకే ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిబ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో కొత్తగూడెం గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసున్నామని, మరొక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ అని మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీల నుంచి ప్యారాచ్యూట్ నాయకులు మాయమాటలతో వస్తారని, వారిని నమ్మితే మన జీవితాల్లో చీకట్లు కమ్మివేస్తాయన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ నాయకుడే నా ప్రత్యర్థి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని నరసింహుల గూడెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జరగబోయే ఎన్నికలలో ప్రధానమైన ప్రత్యర్థి బీజేపీ నాయకుడు కిషన్ నాయక్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ మురళి నాయక్ ఆ వాఖ్యలను కు సంబంధించిన సారాంశాన్ని కూడా విలేకరులకు తెలియజేశారు. గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బానోత్ శంకర్ నాయక్, నాన్ లోకల్ వ్యక్తిగా భావిస్తున్నాను కాబట్టి బీజేపీ అభ్యర్థిని ప్రత్యర్థిగా భావిస్తున్నానని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు పరుస్తామని వాగ్దానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్నాళ్లు స్వలాభం కోసం లేదా తన అనుచరుల అభివృద్ధి ధ్యేయంగా ఉన్న వారిని రాబోయే ఎన్నికలలో దూరం పెట్టాలని డాక్టర్ మురళి నాయక్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి నాయక్ తో పాటు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, మండల కాంగ్రెస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరికల పర్వం



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలో బీజేపీలో పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. సోమవారం రోజు పరకాల మండలం మల్లకపేట గ్రామానికి చెందిన 50మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణ బీజేపీ కార్యాలయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి బీజేపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరిని బీజేపీ వైపు ఆకర్షించే విధంగా ఉన్నాయని అన్నారు. బీజేపీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, మల్లకపేట శక్తి కేంద్ర అధ్యక్షుడు దుమాల నగేష్, బూత్ అధ్యక్షులు డేంగు నవీన్, సంఘం రామకృష్ణ, బుర్రి రాజు, బుల్లి కొండ జశ్వంత్, బొజ్జం తిరుపతి పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా బ్యారికేడ్ల ఏర్పాటు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈ నెల 11న శనివారం దీపావళి పండుగ సందర్భంగా జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు విచ్చేసే ప్రజా ప్రతినిధులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవికి వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ తెలిపారు. వాహనాలు లోనికి రాకుండా బయటనే పార్కింగ్ ఏర్పాటుకు ట్రాఫిక్ అధికారులు చొరవ చూపుతున్నారని, పాసులు ఉన్నవారినే బ్యారికేడ్లలోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరిగే ఉర్సుగుట్ట కుడా ప్రాంగణంలో 11 శనివారం రోజున పెద్ద ఎత్తున బందోబస్తు ట్రాఫిక్ ఏసీపీ బోజ రాజు, మిల్స్ కాలనీ సీఐ ట. సురేష్, ట్రాఫిక్‌సీఐ వెంకన్న, ఎస్ఐ రణధీర్ రెడ్డి నిర్వహిస్తారన్నారు. ఈ స్థల పరిశీలనలో నరకాసుర వధ కమిటీ సభ్యులు కనుకుంట్ల రవి, ఆవునూరి రామ్మూర్తి, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, కొమురెల్లి, తౌటం నరసింహ, నాగవెల్లి రంజిత్, కొమ్ము రాజు, కంది అఖిల్, సాయి కొమ్ము, లింగమూర్తిలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరారు. చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలె గొల్లపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ తీగల యాకన్న, తీగల రామచంద్రు, తీగల వీరస్వామి, గొడిశాల సోమయ్య, బట్ట ప్రకాష్, దూదిమెట్ల భయ్యాలు, తీగల వెంకన్న ఉన్నారు. ఈ కార్యక్రమంలో దయ్యాల వెంకటేష్, బట్ట అబ్బయ్య, తీగల అంజయ్య, వంగాల మల్లయ్య, గొల్లపల్లి సోషల్ మీడియా కన్వీనర్ కడారి అంజయ్య, దేవరుప్పుల టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డిరాజుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జామెట్రీ బాక్సుల పంపిణీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ కు చెందని బీఎస్ ఎన్ ఎల్ లో పదవీ విరమణ పొందిన నాళ్ల సోమనాథం, వారి కుమారుడైన చి.వివేక్ ఈ పాఠశాల నుంచి ప్రథమ స్థానంలో నిలిచి (ఎస్ ఎస్ సీ 1993 లో స్కూల్ టాపర్)ప్రస్తుతం ఒక ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్నందున ఈ సంస్థపై గల అభిమానంతో సోమవారం పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.10,500ల విలువ చేసే జామెట్రీ బాక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత సోమనాథం మాట్లాడుతూ ఈ సంస్థలో చేరడం విద్యార్థుల భాగ్యమన్నారు. సంస్థను, యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కార్యదర్శి డా.చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.భుజేందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎన్.నవీన్, యం. వాసంతి, జి.భాగ్యలక్ష్మి, జి.వీరేశలింగం, ఫిలిప్ హెచ్. లాజరస్, చిలుక భాస్కర్, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# చల్లాను మించిన కాంట్రాక్టర్ రేవూరి

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి




**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాలలో విజయం బీజేపీదేనని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. పరకాల పట్టణం బీజేపీ టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ పరకాలలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ గెలుస్తున్నాడని అన్నారు. పరకాల మీద కపట ప్రేమ చూపెడుతున్న ధర్మారెడ్డిని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని , ఇప్పటికే 8మంది కౌన్సిలర్లు ఇతర పార్టీలకు పోదామనుకుంటే వారి ప్రామిసరీ నోట్లు చెక్కులు దగ్గర పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తి ధర్మా రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో ప్రజలను నమ్మని వ్యక్తి తన సొంత కార్యకర్తలను కూడా నమ్మని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అని అన్నారు. పరకాలలో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో ఉంటుందని బీజేపీ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన రేవూరి ప్రకాష్ రెడ్డి చల్లా ధర్మారెడ్డి కన్నా బడా కాంట్రాక్టర్ అని ఈయన నర్సంపేటలో ఏం అభివృద్ధి చేశాడని పరకాలకు వస్తున్నాడని ప్రశ్నించారు. కార్యకర్తలను డబ్బులు ఇచ్చి కొనడంతో కాంగ్రెస్ పార్టీ ముందుందని ఒక ఒక అపోహలో ఉన్నాడని అన్నారు. ఒక కాంట్రాక్టర్ ను మించిన ఇంకో కాంట్రాక్టర్ రేవూరి ప్రకాష్ రెడ్డి ఎద్దేవా చేశారు. పరకాలలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇప్పటికే పరకాల నియోజకవర్గంలో ఒకపక్క కాళీ ప్రసాద్, ఇంకోపక్క పెసర విజయ చందర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రచారం పూర్తి అయిందని త్వరలో మరొక మారు ప్రచారం లో పాల్గొని బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ విజయ దుందుభి మోగిస్తాడని అన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు దేవుని మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజు వీరు, వరంగల్ జిల్లా కోశాధికారి పగడాల రాజకుమార్, కఠాత్మకూర్ ఎంపీటీసీ గుండెబోయిన రాజు, సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, మారేడు కొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు , పట్టణ ప్రధాన కార్యదర్శిలు నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, నాగెల్లి రంజిత్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, ధర్నా నారాయణదాసు, రేవంత్ సిద్దు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు గోనెల నరసింహ, ఎస్టీ పట్టణ అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, పట్టణ కోశాధికారి మంతెన సంతోష్, మంద రామేశ్వర్, చెరుపల్లి సునీల్,దామ సతీష్, వేనిశెట్టి రాజేష్, తాడిచెట్టు రజినీకాంత్, సాదా మధుకర్ పాల్గొన్నారు.

# అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు జాన్ విక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్రిక విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు దేవు సాంబయ్య పాల్గొన్నారు, అనంతరం శాయంపేట హావేలి గ్రామానికి చెందిన మహిళలను భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ రేపు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనే బీసీ ఆత్మగౌరవ సభకు బీసీ కుల వృత్తుల వారు, కుల సంఘాల వారు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమిస్తామని ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చెప్పిన విషయాన్ని రేపు పునరుద్ఘాటించడమే గాక, ఈ తెలంగాణ ప్రజలకు మరోసారి భరోసా ఇవ్వడానికి విచ్చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎష్ రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. దానికి ప్రత్యక్ష ఉదాహరణ మేడిగడ్డ బ్యారేజ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ లీకేజీ, పిల్లర్లు కుంగిపోయిన నేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన తర్వాత కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమై అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల్లోనూ ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణ, నిర్వహణ లోపాలున్నాయని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్ వహించాలని డిమాండ్ చేశారు. పరకాలలో బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ డాక్టర్ కాళీ ప్రసాద్ కు టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, మండల ఇంఛార్జి మొలుగురి శ్రీనివాస్, మండల ప్రధాకార్యదర్శి మారిపుడి శ్రీనివాస్, కొంగర రవి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరకట్ల ప్రవీణ్, నాయకులు ఎడాకుల రాజిరెడ్డి, ఆకుల వెంకన్న, గట్టు నారాయణా రెడ్డి, ఉట్ల రసుదరెడ్డి, ఆరకట్ల శ్రీనివాస్, కేలొత్ రమేష్, గటిక నాగరాజు, బుర నాగరాజు, కోట శివ, జల్లేల్ల శివ, అఖిల్, విసం రమణారెడ్డి, గట్ల భిక్షపతి, రాజేష్, నాగరాజు, వెంకన్నా,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్‌ను గద్దె దించాలి

### హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** పేదవాడికి న్యాయం జరగాలంటే, కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకువచ్చి బీఆర్ఎస్ ను గద్దె దించాలని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. విజయ భేరి యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం ఎల్కతుర్తి మండలంలోని సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్, కోతుల నడుమ, వల్భాపూర్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తులు, మహిళలు పొన్నం కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి బీఆర్ ఎస్ పాలన ను అంతమొందించాలని అన్నారు. ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ లాంటి పథకాలు ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. డబుల్ బెడ్ రూమ్, ఇంటికి ఉద్యోగం , దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాయ మాటలు చెప్పి కేసీఆర్ అధికారం లోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ పాలనతో విసిగి పోయిన ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటున్నారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ మధ్య తేడా చూడాలంటే కడెం ప్రాజెక్టు కాలుష్యాన్ని చూస్తే సరిపోతుందని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో పాటుగా పీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు సుకినే సంతాజి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, బీసీ సెల్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, పలు గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యూఐ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తా

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాలలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని వర్దన్న పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. ఎన్నికల నేపథ్యంలో సోమవారం హసన్ పర్తి మండలం కేంద్రంలోని ఎల్లాపూర్, మునిపల్లి, జయగిరి, అనంత సాగర్, మడిపల్లి, దేవన్నపేట, పలు గ్రామాలలో వర్దన్న పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి-స్వర్ణ వరద రాజేశ్వరరావుతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో చేరుకోగానే కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి నాగరాజుకు ఘన స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ స్కీమ్ లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.ఆర్ నాగరాజు ప్రజలకు వివరించారు. అదే కాకుండా రూ. 1లక్ష కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం కానుక గా ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాలలో ఉన్న సమస్యలను వేదిక మీద ఉన్న పెద్దలందరూ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నియోజకవర్గం లో ఉన్న అన్ని డ్రైనేజీ, రోడ్లు ఇతర సమస్యలను, పనులను ఏదైతే గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో ఎలాగైతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిందో అదే విధంగా ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా అభివృద్ధి చేందబోతుందని అన్నారు. అనంతరం ఎల్లాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నాగరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా అధికార పార్టీ నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం ఊరిలోన మాజీ ఎంపీటీసీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ప్రచారంలో మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు, ప్రస్తుత సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ వైపు ప్రజల చూపు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ బీజేపీ వైపు ఆకర్షించే విధంగా ఉన్నాయని బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరహరశెట్టి రామకృష్ణ అన్నారు. మండలం లోని నూర్జంపల్లి గ్రామంలోని గ్రామస్తులు స్వచ్ఛందంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భూపాలపల్లి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని గెలిపించడానికి సిద్ధమై భారతీయ జనతా పార్టీలో మండల అధ్యక్షుడు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీలో చేరారు. వీరికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా బీజేపీని అధికారంలోకి తీసుకు రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సామాన్య ప్రజలకు కావాల్సింది ఉచిత విద్య, వైద్యం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం వాటి పైన చేస్తుందని తెలిపారు. ఈ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీనుల వర్గాల వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బీజేపీ చేస్తుందని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో తాటికంటి రాజు, మనోహర్, బిక్షపతి, సురేష్, రాజన్న,రాజు, అశోక్, విజయ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం దర్గాలో ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని బీఆర్ఎస్ పార్టీ దళిత ఉపకులాల ఆధ్వర్యంలో అన్నారం షరీఫ్ హాజరత్ యాకుబ్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ మూడోసారి లక్ష మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. బేడ బుడగ జంగాల కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి అవగాహన కల్పించారు. సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని దళిత కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న క్రమంలో అక్కడ ఉన్న కాలనీవాసులు ఆరూరి రమేష్ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమల పంతులు, రైతు బంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, అన్నారం షరీఫ్ గ్రామ సర్పంచ్ మునుకుంట్ల యశోద బాబు, ఎస్ కే షబ్బీర్, కో ఆప్షన్ ఎంపీటీసీ. గ్రామ రైతుబంధు కోఆర్డినేటర్ ఈరగాని సాంబయ్య, గోపనపల్లి సర్పంచ్ పంచ మహేష్, సోమవారం సర్పంచ్ రాపాక రేణుక నాగయ్య, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, మండల సీనియర్ నాయకులు జంగిలి బాబు, మాజీ సర్పంచ్ బొట్ల కిట్టయ్య, జడల కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జీడి గట్టయ్య, చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ దామర ఆగయ్య, ఒగ్గు దర్గయ్య, చెడిపాక కుమార్, సోమన్న, సుధాకర్, దామర కళ్యాణ్, గొడుగు యాకయ్య, వర్కాల రమేష్, బొట్ల భాస్కర్, పసుల శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, భోగి సాయిబాబు, దళిత ఉపకులాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రచారం



**వరంగల్ వాయిస్, రేగొండ :** రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండా నేనని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ నాయకులకు ఉందని గణపురం జడ్పీటీసీ, కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సతీమణి పద్మ పేర్కొన్నారు. రేగొండ మండలంలో సోమవారం చెన్నాపురం, రూపిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల ప్రచారానికి ముఖ్య అతిథిగా గణపురం జడ్పీటీసీ, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సతీమణి పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల అమలు గురించి గడప గడపలకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం,చేయూత పథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ హామీలను, మోసాలను నమ్మవద్దని ఘనపురం జడ్పీటీసీ గండ్ర పద్మ వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి,పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేసిందన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు పున్నం లక్ష్మి రవి, రూపిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బండారి కవిత దేవేందర్, రేగొండ గ్రామ ఉపసర్పంచ్ గండి తిరుపతి గౌడ్, యూత్ నాయకులు బోయిని వినోద్ కుమార్, సత్తన్న యువసేన నాయకులు మొట్టే కిరణ్ పటేల్, కాంగ్రెస్ నాయకులు పట్టెం శంకర్, కొలెపాక సాంబయ్య రెంటాల సదయ్య, మేకల భిక్షపతి, రైతు నాయకులు నాగపురి మొగిలి గౌడ్, మాజీ సర్పంచ్ శంకరయ్య, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఐనవోలు మండలం వనమాలకనపర్తి గ్రామంలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందించడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నామని, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్ క్రాస్ హనుమకొండ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా జి.కిషన్ రావు, డా టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, పవన్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామా కారోబార్ నాగరాజు, గ్రామస్తులు, వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్లు మాయం




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్లలో సరుకులు మాయమవుతున్నాయని బాధిత మహిళలు ఆందోళన చేపట్టి ఆసుపత్రి సిబ్బందిని నిలదీశారు.పరిస్థితి ఉధృతంగా మారడంతో డయల్ 100కు ఫోన్ చేయగా ఆస్పత్రికి పోలీసులు చేరుకొని విచారిస్తున్నారు. కిట్లలో కొన్ని సరుకులు గడువు ముగియడంతో తొలగించామని వైద్య సిబ్బంది అంటున్నప్పటికీ అవి కనీసం మచ్చుకు కూడా కనపడకుండా చేస్తున్నారని బాధిత మహిళలు పేర్కొంటున్నారు.

## కేయూలో కొండ చిలువల సంచారం



**వరంగల్ వాయిస్, కేయూ :** తరచుగా కొండచిలువలు కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ నుంచి ఫార్మసీ డిపార్ట్మెంట్ వరకు ప్రయాణం చేస్తుంటాయి. ముఖ్యంగా ఈ కొండచిలువలు ప్రొఫెసర్ సారంగపాణి, ప్రొఫెసర్ సమ్మయ్య ల్యాబ్ వెనుక నుంచి ప్రయాణిస్తాయని, ఈ విషయం చాలాసార్లు విద్యార్థిని విద్యార్థులు అప్పటి ప్రిన్సిపాల్ సమ్మయ్య కు తెలియజేశారు. నిన్న సాయంత్రం ఆదివారం రాత్రి 7గంటల సమయంలో భారీ కొండ చిలువ ఫార్మసీ, జియాలజీ విభాగం మధ్యలో కనబడింది. ఈ విషయాన్ని గమనించిన వాకర్స్ ఆ సమయంలో రీసెర్చ్ చేస్తున్నటువంటి సమ్మయ్యకు సాయంత్రం వాకింగ్ కు వచ్చిన వెంకటేశ్వర్ రెడ్డి ఫొటోలు తీసి చూయించారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాకతీయ యూనివర్సిటీలో కొండచిలువల సంచారం చాలా ఎక్కువగా ఉంది. గతంలో కొండ చిలువ ఫిజికల్ ఎడ్యుకేషన్ హాస్టల్, క్వార్టర్స్ మధ్య భాగంలో తిరుగుతుండగా అప్పుడు స్పందించిన ఫారెస్ట్ ఆఫీస్ నుంచి ఒక వ్యక్తిని తీసుకొచ్చి వెతికినా కూడా దొరకదేదు. కొండచిలువల సంచారంతో విద్యార్థులు, యూనివర్సిటీలో నివాసం ఉన్నటువంటి ఎంప్లాయిస్ పిల్లలుబయటకు వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పుడైనా యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌తో సంప్రదించి కొండచిలువలను పట్టుకోవాలని కోరుతున్నారు.

















తెలంగాణలో ప్రజలంతా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని పరకాల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. ఉచితాల పేరుతో రాష్ట్ర నిధులను సీఎం కేసీఆర్, అతని కుటుంబ సభ్యులు దోచేశారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 'వరంగల్ వాయిస్ ప్రతినిధి'తో ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జాతీయ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానన్నారు. నీతి, నిజాయితీగా పరకాల ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు.

### బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం..

మారుమూల ప్రాంతాల అభివృద్ధి కేవలం బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న బీజేపీని గెలిపించాలని కాళీ ప్రసాదరావు కోరారు. కర్ణాటకలో హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని, ఆ హామీల పేరుతో మరోసారి తెలంగాణ ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. అవినీతి, అక్రమాలు, లిక్కర్ మాఫియా చేసే లీడర్లకు మాత్రమే బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చిందని విమర్శించారు. అవినీతి లక్ష్యంగా సీఎం కేసీఆర్ స్వయంగా ఇంజినీర్ గా మారడంతో మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు కుంగుతున్నాయని డాక్టర్ కాళీ ప్రసాద్ విమర్శించారు. మేడిగడ్డ ఘటనపై వెంటనే దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలన పట్ల తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, అన్ని వర్గాల ప్రజలు బీజేపీ పట్ల ఆసక్తిగా చూస్తున్నారని ఆయన అన్నారు.



# దొరలు కాదు ప్రజలే గెలవాలి

### కుటుంబ పాలనను పాతరేయాలి..

రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతోందని ఈసారి ఓటుతో వారి పాలనను పాతరేయాలన్నారు. గత పది ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. మాయల మరాఠీ కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. ప్రజా సంక్షేమం కోరే ప్రభుత్వం రావాలన్నారు. కష్టాలు పోవాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ ఆరు హామీలతో ముందుకు వస్తుందని 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతుల్ని మరిచిందని ఎరువుల కోసం రైతులను లైన్లలో నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు చల్లా ధర్మారెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డిల స్వభావాలు ఒకటే అన్నారు. వారిని నమ్మి ఓటు వేసి మోసపోరాదని కోరారు. తెలంగాణను చక్కదిద్దే సమయం ఆసన్నమైందని ప్రజలకు తెలిపారు. పరకాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేసే తనకు అవకాశం ఇవ్వాలన్నారు. వజ్రాయుధం లాంటి ఓటు వేసే ముందు ఒక్కసారి ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని డాక్టర్ కాళీ ప్రసాదరావు కోరారు.

### సేవ చేస్తా.. అవకాశం ఇవ్వండి..

ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు నిత్యం అండగా ఉండి సేవకుడిగా పని చేస్తానని పరకాల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటి ఉంటానని, నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తానన్నారు. బీజేపీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను కచ్చితంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ దోపిడి పాలనపై ప్రజలు తిరగబడుతున్నారని, ఈ ఎన్నికల్లో మార్పు కోరుకుంటున్నారన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగినట్లే కేసీఆర్ ప్రభుత్వం కూలబోతుందని ఆయన జోస్యం చెప్పారు. కేసీఆర్ మళ్లీ గెలిస్తే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తాడన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తి లేదన్నారు. పరకాల నియోజకవర్గాన్ని పరిపాలించిన గత పాలకులు అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, పేద ప్రజల భూములు లాక్కొని రైతులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ముఖ్యంగా పరకాల నియోజకవర్గ ప్రజలు సమకాలీన పరిస్థితులను అర్థం చేసుకొని తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ప్రజలు తనను దీవిస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి పరకాలలో దోరలు కాదు.. ప్రజలు గెలవాలని, ఎగిరేది కాషాయ జెండానే అని డాక్టర్ కాళీ ప్రసాదరావు స్పష్టం చేశారు.

### నిండు మనసుతో ఆశీర్వదించాలి..

పరకాల బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావుకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోంది. ప్రచారంలో భాగంగా గడపగడపకు ఓట్ల కోసం వెళ్లిన సందర్భంలో సబ్బండ వర్గాలు మద్దతు తెలుపుతూ నిండు మనసుతో ఆయనను ఆశీర్వదిస్తున్నారు. గ్రామ గ్రామాన కమలం పువ్వును ఆదరిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో డాక్టర్ కాళీ ప్రసాద్ దూకుడు పెంచడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గ్రామాల్లో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ దశ మార్చే కమలం పువ్వు గుర్తుకే ఓటేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సామాజిక న్యాయమే ధ్యేయం
## కుటుంబ పాలనను పాతరేయాలి
## కమలంతోనే అభివృద్ధి సాధ్యం
## బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు

రోగుల నాడీయే కాదు.. ఓటర్ల నాడీ కూడా తనకు తెలుసంటూ రాజకీయ రంగంలో అడుగుపెట్టారు. థర్మామీటర్ పట్టుకొని ఎందరో రోగులను కాపాడిన ఆయన ప్రజల పక్షాన నిలబడి అసెంబ్లీ ఎన్నికల్లో సమర శంఖం పూరించేందుకు సిద్ధమయ్యారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ బిడ్డ **డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు** పరకాల బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల సంగ్రామంలో పోరాటానికి సై అంటున్నారు. పరకాల గడ్డపై కాషాయ జెండా ఎగరం ఖాయమంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.





- గడ్డం కేశవమూర్తి

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు తిరిగి అధికారం ఇవ్వాలి

## వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



**వరంగల్ వాయిస్, రేగొండ :** కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధిపథంలో నడుస్తోందని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పిలుపునిచ్చారు. ఎన్నికలలో ప్రచారంలో భాగంగా రేగొండ మండలం రంగయ్య పల్లె, గ్రామంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో గండ్ర జ్యోతి పాల్గొని అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిరిగి మూడవసారి, అలాగే నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించి హైట్రిక్ విజయం సాధించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ గ్రామాల ప్రజలను కోరారు. ముందుగా గ్రామాలలో గండ్ర జ్యోతి కి మహిళలు కోలాటం బతుకమ్మ, పూలను చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. గండ్ర జ్యోతి ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి, భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాలలో ముఖ్య కూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమంతో పాటు, రైతు సంక్షేమం వంటి పథకాలను అమలు చేసి అభివృద్ధి చేసి చూపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని జ్యోతి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరెంటు కష్టాలు, రైతులు అవస్థలు పడతారని గత పాలకుల విమర్శలను తిప్పి కొట్టి 24 గంటల కరెంటు తో పాటు, రైతు బీమా రైతు బంధు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ప్రజలు, అడగకముందే ఆసరా పింఛన్లను పెంచి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ప్రజలకు గండ్ర జ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మండల వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, సర్పంచులు దగ్గు సంధ్యారాణి వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరెడ్డి, బూడిదల సుధాకర్, తిరుపతి, ఎంపీటీసీలు మైస సుమలత భిక్షపతి, శ్వేత, బీసీ మండల పార్టీ అధ్యక్షుడు బండి రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు వారణాసి అంజి, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నడిపెల్లి శ్రీనివాసరావు, పబ్బ శ్రీనివాస్ గౌడ్, గండ్ర యువసేన నాయకులు గంజి రజనీకాంత్, సినీ కళాకారుడు తాల్లపెల్లి దామోదర్ గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, బొక్క భాస్కర్, కుసుంబ రంజిత్ కుమార్, మహిళ అధ్యక్షురాలు కేశిరెడ్డి సబితా ప్రతాప్ రెడ్డి, రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి, మాజీ ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, యూత్ నాయకులు పేరాల ప్రశాంత్ రావు, తాళ్ల పెల్లి చింటు గౌడ్, రేగొండ టౌన్ యూత్ అధ్యక్షుడు మాడగని నరేష్ , పలు గ్రామాల యువకులు, నాయకులు, కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలు

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి మండలంలోని బూర్గుమల్ల, అన్నారం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరూరి రమేష్ గెలుపు కోసం ప్రచారం చేశారు. ఇందులో భాగంగా చిన్నపిల్లలకు కండువాలు కప్పి ప్రచారంలో తిప్పుకున్నారు. ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను వాడరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు నిబంధనలను తుంగలో తొక్కి చిన్నపిల్లల చేత ప్రచారం చేయించడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న సోషల్ మీడియాలో ఫొటోలను గమనించిన అధికారులు, నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



# నామినేషన్ పత్రాలను నిశితంగా పరిశీలించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 2023 శాసన సభ సాధారణ ఎన్నికలలో అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో మూడో రోజు జీడబ్ల్యూఎంసీలో ఏర్పాటు చేసిన 106వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగే నామినేషన్ల ప్రక్రియను ఆమె పరిశీలించారు. గత శుక్రవారం నుంచి సోమవారం వరకు ఐదుగురు అభ్యర్థులు 6నామినేషన్లు దాఖలు చేశారని, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ ప్రక్రియ సమర్థంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్ఓ షేక్ రిజ్వాన్ బాషా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డీఈఓ ఎలెక్టోరల్ పరిశీలన గదిని, నోటీసు బోర్డుపై ప్రదర్శించిన నామినేషన్ల వేసిన వివరాలు , నామినేషన్ల సహాయక కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బీలను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు జాబితాలను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్ లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలంలో నమోదు చేసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినప్పుడు అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫొటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీ చేసే పార్టీ గుర్తులను తెలియజేశారా లేదా, మొదలైనవి పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటినీకి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని కోరారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేసే అభ్యర్థుల కరదీపిక తదితర అందించాలని, నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ షేక్ రిజవ్వాన్ బాషా, అదనపు కమిషనర్ అనిస్సూర్ రషీద్, ఏఆర్ఓ మహ్మద్ ఇక్బాల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది

## నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ గాలి వీస్తుందని, ఈ గాలిలో బీఆర్ఎస్ పార్టీ కొట్టుకోపోతుందని 4వ డివిజన్ ప్రజా దీవెన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా సోమవారం హనుమకొండ 4వ డివిజన్ లో యాదవనగర్ సర్కిల్ నుంచి ప్రారంభమై కృష్ణ కాలని, గౌతం నగర్, దుర్గా కాలనీ మీదుగా సాగి రెడ్డి కాలనీ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టిందని, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందని అన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని, యువతకు ఉద్యోగాలు లేవని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని, ఒక్క డీఎస్సీ వేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెల లోపే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బి. శ్రీధర్ యాదవ్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ హనుమకొండ రాజేందర్, సీనియర్ నాయకులు బి.కుమార్ యాదవ్, అనిల్, శివ , శ్రీధర్, కొంటె సుకన్య సతీష్, నల్ల సత్యనారాయణ, తక్కలపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు

**వరంగల్ వాయిస్, మరిపెడ:** డోర్నకల్ నియోజకవర్గంలో నాల్గవ రోజు ఇద్దరు అభ్యర్థులు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నర్సింహరావుకు నామినేషన్లు దాఖలు చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా నునావత్ భూపాల్ నాయక్, స్వతంత్ర అభ్యర్థిగా భూక్య బాలాజీ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. భూపాల్ నాయక్ వెంట డీవై గిరి, రంగన్న గౌడ్ తదితరులు ఉన్నారు.



# గౌడలకు అండగా ఉంటాం..

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** గౌడ కులస్తులకు అండగా ఉంటానని, వారి అభివృద్ధిలో భాగస్వామినవుతానంటూ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. ఉర్సు కరీమాబాద్ లో నాగపూరి సంజయ్ బాబు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ పెద్దలు ఎమ్మెల్యే నరేందర్ కు పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గౌడ కులస్తులకు గులాబీ సర్కార్ ఎంతో సహాయసహకారాలు అందిస్తూ మీ అభివృద్ధిలో ముందుచుతున్నామన్నారు. నియోజకవర్గంలో గౌడ కులస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మంచి రోడ్లు, కమ్యూనిటీ హాల్, గుడి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కమ్యూనిటీ హాల్ కోసం అదనంగా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. నేను మాట ఇస్తే తప్పనంటూ ప్రకటించారు. గౌడన్నలకు ప్లాట్లు అందించడంతోపాటు గృహలక్ష్మితో మరింత సహకారమందిస్తామన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో గౌడలకు రెండు సీట్లు కేటాయిస్తానంటూ హామీ ఇచ్చారు. నాకు తెలిసింది ప్రజలకు సేవ చేయడం మాత్రమేనని నష్టం చేశారు. రైల్వే గేటు నుంచి రంగశాయిపే వరకు అద్భుతంగా రహదారుల నిర్మాణం పూర్తయిందన్నారు. కరీమాబాద్ గల్లిలో రిలయన్స్ మార్ట్ పెట్టిర్రు అంటే మన అభివృద్ధి వల్లనే అన్నారు. గౌడన్నలు గొప్పగా ఎదగాలి మీ కోసం పని చేస్తున్న నన్ను మీరు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండా వెంకన్న గౌడ్, మాజీ చైర్మన్ మండా శ్యామ్, కుడా డైరెక్టర్లు మోడెం ప్రవీణ్ గౌడ్, బత్తిని హరిప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ నాగపురి వెంకటేశ్వర్లు, నాగపురి కల్పన, బత్తిని అఖిల్ గౌడ్, బత్తిని రాజు నాగపురి భిక్షపతి, నాగపూరి కుమారస్వామి, నాగపురి బలరాం, గోడిశాల సత్తిబాబు, గోడిశాల వెంకన్న, నాగపూరి బొందయ్య, నాగపురి అశోక్, బైరగోని మనోహర్ బత్తిని యుగంధర్, పొగాకు సందీప్, పూజారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com